## <u>పత్రికా ప్రకటన</u>

<u>తేది.09.09.2017.</u>

### <u>ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రొక్లెయిన్ వాల్సు దొంగతనానికి పాల్పడిన ఇద్దరు నిందితుల అరెస్టు</u>

### <u>వారి వద్దనుండి రూ.45 వేలు విలువ చేసే నాలుగు ప్రోక్లెయిన్ వాల్సు 2 షాప్టులను స్వాధీనం</u>

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.09.09.2017న సి.సి.యస్. పోలీసులకు అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ 100 అడుగుల రోడ్డులో, సాక్షి పత్రిక ఆఫీసు దగ్గర గల కాటా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ఇద్దరు నిందితులు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రొక్లైన్ మీద ఆపరేటర్‌గా పనిచేస్తు ది.27.08.2017వ తేది రాత్రి సమయంలో ఎవరికీ అనుమానం రాకుండా వారుపనిచేస్తున్న ప్రొక్లైన్ యొక్క 4 వాల్సు మరియు 2 షాప్టులను దొంగిలించినట్లు వెల్లడి కావడంతో ఆ నిందితున్ని అరెస్ట్ చేసి వారి వద్దనుండి సుమారు రూ.45వేల విలువ చేసే 4 వాల్సు మరియు 2 షాప్టులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో కృష్ణా జిల్లా, ముదినేపల్లికి చెందిన తురకా నరసింహారావు (22 సం॥) ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో లారీలో బూడిదను లోడుచేసే నిమిత్తం ప్రొక్లైన్ మీద ఆపరేటర్‌గా పనిచేస్తున్నట్లు తనతోపాటుగా హెల్పర్‌గా పనిచేసే మరో 16సం॥ జువనైల్ నిందితుడు ఇద్దరూ కలసి చెడువ్యసనాలకు అలవాటుపడి వారు సంపాదించిన సంపాదన వారికి సరిపోక తేలికగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకుని ది.27.08.2017వ తేది రాత్రి సమయంలో వారు పనిచేస్తున ప్రొక్లైన్ యొక్క 4 వాల్సు మరియు 2 షాప్టులను దొంగిలించివాటిని ఈ రోజున ఎవరికైనా అమ్ముకునే నిమిత్తం ఇక్కడ నిలపడి ఉన్నట్లు వెల్లడి కావడంతో ఆ నిందితులను అధుపులోకి తీసుకుని వారి వద్దనుండి సుమారు రూ.45వేల విలువ చేసే 4 వాల్సు మరియు 2 షాప్టులను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.09.09.2017న సి.సి.యస్. పోలీస్‌వారికి అందిన సమాచారం మేరకు విజయవాడ సిటీ, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ 100 అడుగుల రోడ్డులో, సాక్షి పత్రిక ఆఫీసు దగ్గర గల కాటా వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులలో తురకా నరసింహారావు (22 సం॥) అరెస్టు చేసి వారి వద్దనుండి సుమారు రూ.45వేల విలువ చేసే 4 వాల్సు మరియు 2 షాప్టులను స్వాధీనం చేసుకుని వారిలో 16 సం॥ జువనైల్ నిందుతుడిని జువనైల్ హోమ్‌కు పంపడమైనది.

-- xx --